ప్రజాజ్యోతి దినపత్రికకు
ప్రతి అక్షరం ప్రజల కోసం

## విలేకరులు కావలెను

ప్రజాజ్యోతి దినపత్రికకు మండలాల వారీగా అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

**కరీంనగర్:** కరీంనగర్ క్రైం, కరీంనగర్ కార్పొరేషన్, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్, ఇల్లందకుంట, గన్నేరువరం,

**పెద్దపల్లి:** పెద్దపల్లి క్రైం, పెద్దపల్లి టౌన్, జూలపల్లి, ఎలిగేడు, యైటింక్లయిన్ కాలనీ, ఓదెల, మంథని రూరల్.

**జగిత్యాల:** రాయికల్, గొల్లపల్లి, వెల్గటూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్.

**రాజన్న సిరిసిల్ల:** సిరిసిల్ల క్రైం, చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్, బోయినిపల్లి, వీర్నపల్లి, ఇల్లంతకుంట.

**ఇంటర్వ్యూ తేది: 19-01-2026**

ప్రజాజ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ టు ఉమెన్స్‌కాలేజ్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.
సంప్రదించాల్సిన నంబర్: 8333998076





జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 17-1-2026 పేజీలు : 10


## రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు

- తుది దశలో మేడారంలో గద్దెల పునర్నిర్మాణ పనులు
- భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి
- అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు
- మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తాము
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- రూ. కోటి నిధులతో తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన

**రాజన్న సిరిసిల్ల జనవరి -16 (ప్రజాజ్యోతి)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్ లలో కలిపి రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేశారని, సీఎం, ఇతర మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ...

మిగతా 10లో...






## దేశ ఆర్థిక వ్యవస్థలో విశ్వకర్మల పాత్ర కీలకం

### కేంద్ర మంత్రి బండి సంజయ్




**"కరీంనగర్ బ్యూరో, జనవరి 16( ప్రజాజ్యోతి)** విశ్వకర్మ బ్రాహ్మణులు దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో కీలకమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం దాదాపు రూ.13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. శుక్రవారం కరీంనగర్ లోని మొగ్దుంపూర్ లో విశ్వబ్రాహ్మణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖద్వార నిర్మాణ పనుల్లో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరై శంకుస్థాపన చేశారు. గత 11 సంవత్సరాల్లో భారత ప్రభుత్వం విశ్వకర్మ సమాజానికి చెందిన సంప్రదాయ వృత్తిదారుల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, నైపుణ్యాభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చించిందన్నారు. స్కిల్ ఇండియా, డీడీయూ జీకేవై వంటి కార్యక్రమాల ద్వారా విశ్వకర్మలకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు బండి సంజయ్ 41 డివిజన్ వావిలాలపల్లి లో కరీంనగర్ జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అట్లాగే 46వ డివిజన్ లో కేబీ బ్యాంకెట్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ కార్పొరేటర్ బండారు వేణుతోపాటు స్థానిక బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# పల్లిమక్త లో మున్నూరు కాపు సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**కొనరావుపేట: జనవరి. 16(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఇందులో అధ్యక్షులు గా వాసంపెల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు,ద్యావ అంజయ్య,లను సభ్యుల సమ్మతితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ ఐక్యతతో పాటు సామాజిక అభివృద్ధి మున్నూరు కాపు కులస్తుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మాజీ సర్పంచ్ ద్యావ శంకర్, వంగల నారాయణ, ద్యావ మనోజ్ కుమార్, ద్యావ రాములు, ద్యావ రామకృష్ణ, ఉన్నారు.

# జాతరకు పూర్తి బందోబస్తు వేములవాడ రూరల్ ఎస్సై వెంకటరాజం జాతర వేళ పోలీసుల పటిష్ట ఏర్పాట్లు

**- ఎస్సై వెంకటరాజం**



**వేములవాడ, జనవరి, 16: ప్రజాజ్యోతి:**
వేములవాడ రూరల్, మండలం నాగయ్యపల్లె గ్రామంలో వెలసిన శ్రీ దుబ్బ రాజన్న స్వామి వారి మాఘ అమావాస్య జాతరను భక్తిశ్రద్ధలతోఘనంగానిర్వహించనున్న నేపథ్యంలో, గ్రామస్తులు వేములవాడ రూరల్ ఎస్సై వెంకటరాజం జాతర ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, జాతర కమిటీ సభ్యులు ఎస్సై వెంకటరాజం మర్యాదపూర్వకంగా కలిసి జాతర వివరాలను తెలియ జేస్తూఆహ్వానపత్రాన్నిఅందజేశారు. అనంతరంజాతరకుసంబంధించిన పోస్టర్‌ను ఎస్సై వెంకటరాజం ఆవిష్కరించారు. ఈసందర్భంగాఎస్సైవెంకటరాజం,మాట్లాడుతూ, దుబ్బరాజన్నజాతరనుభక్తులుఎలాంటఇబ్బందులులేకుండాశాంతి యుతంగానిర్వహించేందుకుపోలీస్‌శాఖతరపునతగినంతబందోబ స్తుఏర్పాటుచేస్తామనితెలిపారు.. జాతరనిర్వహణలోనిర్వాహకులు, గ్రామస్తులు సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు,గ్రామపెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరి పాటించాలి

**ప్రభుత్వ ఉద్యోగులే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**




**గోదావరిఖని , జనవరి 16(ప్రజా జ్యోతి):**
ట్రాఫిక్ నిబంధనలు తాము పాటించడంతో పాటు ఇతరులు కూడా అనుసరించేలా అవగాహన కల్పించడంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఎరైవ్ ఎలైవ్ క్యాంపెయిన్ లో భాగంగా గోదావరిఖని పోలీసుల ఆధ్వర్యంలో రామగుండ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక బాధ్యతగా భావించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తమ భద్రత,రక్షణ పట్ల సొంత ఆలోచనను సమాజంలో గౌరవ స్థానంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు వివరిస్తే ప్రయోజనం ఉంటుందన్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీస్ అధికారుల సమన్వయంతో నగర పాలక సంస్థ ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు వెడల్పుతో పాటు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహిస్తూ వారి సూచనలను కూడా అమలు చేస్తున్నామన్నారు. రోడ్డు భద్రత పై పోలీస్ అధికారులు ఇచ్చే సలహాలు,సూచనలు నగర పాలక సంస్థ తీసుకుంటుందని,టైమ్ మేనేజ్ మెంట్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలు కొంత వరకు నివారించ వచ్చునన్నారు. పెద్దపల్లి డి సి పి రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచార కార్యక్రమం ఎరైవ్ ఎలైవ్ క్యాంపెయిన్ ఉద్దేశ్యాన్ని,రోడ్డు ప్రమాద బాధితుల కష్టాలను వివరించారు. ట్రాఫిక్ ఎ సి పి.సి హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటి నుంచి బయటకు వాహనం పై వెళుతున్నప్పుడు హెల్మెట్ ధరించి ఉండాలని,మద్యం సేవించి వాహనం నడపవద్దన్నారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ట్రాఫిక్ సి ఐ ప్రవీణ్ మాట్లాడుతూ వెంటనే స్పందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే ప్రభుత్వం నుండి నగదు పురస్కారం,బాధితుడికి ఒక లక్షా యాభై వేల రూపాయల విలువైన వైద్య సేవలు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎ సి పి గజ్జి కృష్ణ,ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ఆర్ ఎం ఓ కృపా భాయ్,గోదావరిఖని వన్ టౌన్ సి ఐ. ఇంద్రసేనా రెడ్డి,ట్రాన్స్ పోర్ట్ విభాగం అధికారి లింగయ్య,ఆర్ అండ్ బి, ఆర్ టి సి,మున్సిపల్ పాల్గొన్నారు.

# శబరిమలకు బయలుదేరిన స్వాములు



**చొప్పదండి, జనవరి 16 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి వెంకటేశ్వర మణికంఠ ఆలయం నుండి అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శుక్రవారం శబరి యాత్రకు తరలి వెళ్లారు. అర్చకులు చరణాచార్యులు ఆధ్వర్యంలో గురుస్వామి దండే రవీందర్, దండే రమాదేవి స్వామి, రాజు స్వామి, కొత్తూరు శేఖర్ స్వామి తదితరులతోపాటు హనుమాన్ భజన మండలి సభ్యుడు చీకట్ల లచ్చయ్య కూడా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర మణికంఠ ఆలయ అధ్యక్షుడు పొన్నం రాజేష్ గౌడ్, పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య, దండే లింగయ్య, కట్టసత్యం, పిట్టల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# తార్ రోడ్డు రిపైర్లకు 55. 43 లక్షల మంజూరి

**మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య**

**తారు రోడ్ల రిపేర్లకు 55 లక్షల43 వేలు మంజూరు**

**సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య**



**ఎల్లారెడ్డిపేట జనవరి 16 (ప్రజా జ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని తారు రోడ్ల ప్యాచ్ వర్క్ ల రిపేర్లకు 55 లక్షల 43 వేలు రూపాయలు మంజూరు కావడం జరిగిందని శు క్రవారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలంలో 17 గ్రామాలకు సంబంధించిన తారు రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడం జరిగిందన్నారు కిషన్ దాస్ పేట నుండి కోరుట్ల పేట వరకు లక్ష రూపాయలు. కిషన్ దాస్ పేట నుండి శ్రీ రామకోటి కోరుట్లపేట వరకు 3 లక్షల 50 వేలు నారాయణపూర్ నుండి రాగట్లపల్లి వరకు 3 లక్షల 10 వేలు. వెంకటాపూర్ నుండి పోతిరెడ్డి పల్లె వరకు 6 లక్షలు పిడబ్ల్యూజి రోడ్డు నుండి అక్కపల్లి వరకు 4 లక్షలు. పోతిరెడ్డి పల్లె నుండి ధర్మారం వరకు 7 లక్షలు పిడబ్ల్యూసి రోడ్డు నుండి దుమాల వరకు 2 లక్షలు. పిడబ్ల్యూజి రోడ్డు నుండి పదిర వరకు 1 లక్ష,50, వేలు పిడబ్ల్యూజి రోడ్డు నుండి వయా పెద్దమ్మ వరకు లక్ష రూపాయలు అక్కపల్లి నుండి శివంగాలపల్లె వరకు 4, లక్షలు 50, వేలు తిమ్మాపూర్ వరకు 2 లక్షల 50 వేలు బాకూరు పల్లె నుండి సేవాలాల్ తండా వరకు లక్ష రూపాయలు పీడబ్ల్యూజి రోడ్డు బండలింగంపల్లి వయా పెద్దమ్మ టెంపుల్ వరకు లక్ష రూపాయలు కోరుట్ల పేట నుండి సింగారం వరకు 5 లక్షల 30 వేలు ఎల్లారెడ్డిపేట నుండి వయా కిషన్ దాస్ పేటకు లక్ష 50 వేలు ఎల్లారెడ్డిపేట నుండి వయా పెట్రోల్ బంక్ మీదుగా కోరుట్ల పేటకు 3 లక్షల 10వేలు. బండ లింగంపల్లి నుండి నారాయణపూర్ వయా మానేరు బ్రిడ్జి 7 లక్షల 40 వేలు మంజూరయ్యాయని అన్నారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి డైరెక్టర్ మెండె శ్రీనివాస్ నాయకులు శనిగరం బాలరాజు గుర్రాల రాజిరెడ్డి. వంగ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతాం

-నూతన ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మిస్తాము

-అన్ని వసతులు కల్పిస్తాము-త్వరలో ఏటీసీ పనులు ప్రారంబిస్తాము

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-రుద్రంగిలో ఎం ఆర్ సీ భవనం ప్రారంభం

-కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్





**రాజన్న సిరిసిల్ల జనవరి – 16 (ప్రజాజ్యోతి):**
రుద్రంగిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రుద్రంగి మండల కేంద్రంలో సర్వ శిక్ష నిధులు రూ. 48. 60 లక్షల నిధులతో మండల రిసోర్స్ భవనం (ఎంఆర్సీ) నిర్మించగా, శు క్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంబించారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో 21 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రుద్రంగిలో పలు ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థానికుల కోరిక మేరకు క్రీడల కోసం మైదానం ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలోని యువత, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి, ఉపాధి పొందేందుకు శిక్షణ అందించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కోసం రూ. 42 కోట్లు మంజూరు చేసిందని, టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు మొదలు పెడుతామని తెలిపారు. టాటా కంపెనీ సహకారం, బాగస్వామ్యంతో దీనిలో మొత్తం ఆరు కోర్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో గోదాం నిర్మాణానికి స్థలం గుర్తిసున్నామని, దాని పనులు ప్రారంబిస్తామని చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో రుద్రంగి రెండో అతి పెద్ద గ్రామమని తెలిపారు. విశాలమైన రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. కలికోట-సూరమ్మ ప్రాజెక్టు నిర్వాసితులకు త్వరలో పరిహారం పంపిణి చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని, కబ్జాలో ఉన్న భూమి లేని అర్హులైన నిరుపేదల భూములు తీసుకోమని స్పష్టం చేసారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నియోజకవర్గానికి త్వరలోనే సాగు నీటిని విడుదల చేయిస్తానని తెలిపారు. 132/33 సబ్ స్టేషన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. 5 కోట్ల పై చిలుకు నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఇందిర చౌక్ నుంచి కుక్కుల గండి వరకు రూ. 4 కోట్ల 57 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, రుద్రంగి నుంచి దసరా నాయక్ తండా అప్రోచ్ సీసీ రోడ్డు హై లెవల్ బ్రిడ్జి 2 కోట్లు 50 లక్షలతో రోడ్డు నిధులు మంజూరు అయ్యాయని పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని వివరించారు. 50 ఏళ్లుగా రుద్రంగి గ్రామస్థులు ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి కి 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి 30 పడుకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని తెలిపారు. రుద్రంగి నుండి రామకృష్ణ పూర్ పల్లెకు వెళ్ళాలంటే ఎన్నో కష్టాలు పడేవారని, తానూ గెలిచిన 6 నెలల్లో రూ.62 లక్షలతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేశానని పేర్కొన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు 1 కోటి 50 లక్షల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, రుద్రంగి గ్రామంలో ప్రధాన రహదారి పై ఇరువైపులా 2 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని, నూతన పోలిస్ స్టేషన్ నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. రైతులు అంగీకరిస్తే వారికి నష్ట పరిహారం చెల్లించి అచ్చయ్య కుంట లో ,నగరాం చెరువును నీటితో నింపుతామని స్పష్టంచేసారు. **భవనంతో సమావేశాలకు ఉపయోగం:** రుద్రంగిలో మండల రిసోర్స్ భవనం (ఎంఆర్సీ) అందుబాటులోకి రావడంతో విద్యాభివృద్ది సమావేశాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అలాగే ఉపాద్యాయులు, విద్యార్థులు తల్లితండ్రుల సమావేశాలు నిర్వహించవచ్చని వివరించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయ భవనాల కోసం ఇంటి గ్రతేడ్ భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మార్కెట్ కమిటి చైర్మెన్ చేలుకల తిరుపతి, వేములవాడ ఆర్డీఓ రాదాభాయి, డీఈఓ వినోద్ కుమార్, టీజీ ఈడబ్ల్యూ ఐడీసీఈఈ అశోక్ కుమార్, డీఈ సత్యనారాయణ, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 16( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంప్ కార్యాలయంలో గురువారం సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో అలంకరించగా, సిబ్బంది పండుగ వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్యమైన పర్వదినమని తెలిపారు. వ్యవసాయం, ప్రకృతి, కుటుంబ బంధాల ప్రాధాన్యతను ఈ పండుగ ప్రతిబింబిస్తుందన్నారు. అధికారులు, ఉద్యోగులతో కలెక్టర్ ఆత్మీయంగా మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల మధ్య ఐక్యత మంచి వాతావరణం పెంపొందించేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ,బిజెపిని బొంద పెట్టుడు ఖాయం

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ టౌన్, జనవరి 16( ప్రజాజ్యోతి):** కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి ని ప్రజలంతా బొంద పెట్టుడు పెట్టుడు ఖాయమని తెలిపోయిందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి శక్తిని పెంచుదామని పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తపెల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో రేకుర్తి నుంచి బీఆర్ఎస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి రాజేందర్ రావు కండువాలు కప్పారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రేకుర్తి డివిజన్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ఐదారు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని తెలిపారు. నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అభినందనీయమని చెప్పారు. కలిసికట్టుగా అందరం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నందెల్లి ప్రకాష్.తో పాటు కె పీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ పొన్నాల తిరుపతి.రైతు సంఘం అధ్యక్షులు అస్తపురం నర్సయ్య.సీనియర్అప్తాలమిక్ ఆఫీసర్ జగన్ మోహన్.రేకుర్తి పాత 19 వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అవరు లత. రజక సంఘం గౌరవఅధ్యక్షులుపొన్నాలలక్ష్మన్.ప్రధానకార్యదర్శిమునిగంటిలింగయ్య.ఎ ొన్నాలసంపత్.సబ్బునాగరాజు.అబ్దుల్లాకూననర్సయ్య.మర్రిపెల్లిరవి.కటి కప్రశాంత్.బ.నర్సింలు.ఎష్ట్ర.కనుకయ్య.ఎష్ట్ర.రమేష్ ఎ.వినయ్ గంగారపుఅశోక్.ఎండి.అబ్దుల్లానయీమ్.మహిళా నాయకురాలు.పోలు సభిత.. మాలోతు మహాలక్ష్మి విజయలక్ష్మి.షేక్ సన్వాజ్.అంజి.సంజీవ్ అల్లు.ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మనగుర్తి యువతకు క్రికెట్ కిట్ పంపిణీ చేసిన సర్పంచ్ రమేష్



**సైదాపూర్, జనవరి 16: ప్రజా జ్యోతి :** సైదాపూర్ మండల పరిధిలోని అమ్మనగుర్తి గ్రామంలో యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ కదిరె రమేష్ క్రికెట్ కిట్ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించాలని కోరారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లంకదాసరి కార్తీక్,వార్డు సభ్యులు, నాయకులు, మరియు యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ కిట్ అందజేసినందుకు

# బెహరైన్‌లో మృతి చెందిన పిట్టల దేవరాజుకు ప్రభుత్వం సహకారం



**ముస్తాబాద్, జనవరి 16( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, పోతుగల్ గ్రామానికి చెందిన పిట్టల దేవరాజు (52) జీవనోపాధి నిమిత్తం గత కొన్ని సంవత్సరాలుగా బెహరైన్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు. ఈ క్రమంలో 08-01-2026 తేదీన ఆయన హఠాత్తుగా మరణించారు. ఈ విషయం కంపెనీ యాజమాన్యం ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేయబడింది.సమాచారం అందిన వెంటనే తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించి, బెహరైన్‌లోని భారత ఎంబసీ అధికారులు మరియు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి మృతదేహాన్ని భారత్‌కు తరలించేలా తక్షణ చర్యలు చేపట్టారు. వారి చొరవతో పిట్టల దేవరాజు భౌతికకాయాన్ని హైదరాబాద్‌కు తీసుకురావడం జరిగింది.ఈ ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ , సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి , పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ , ఎన్ఆర్ఐ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ , వార్డు సభ్యురాలు అనిత శ్రీనివాస్ తదితరులు సంపూర్ణ సహకారం అందించారు.అలాగే హైదరాబాద్ ఎన్ఆర్ఐ అధికారి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో హైదరాబాద్ నుంచి పోతుగల్ గ్రామం వరకు ఉచిత అంబులెన్సు సౌకర్యాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న ఎన్ఆర్ఐ కార్మికుల సమస్యల పట్ల తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ స్పందిస్తూ, ఇలాంటి కష్టసమయాల్లో వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# జిల్లా రెడ్డి సంగం ఆధ్వర్యంలో సర్పంచి ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులకు ఘన సన్మానం



**ఎల్లారెడ్డిపేట జనవరి 16( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఇల్లందుల గీతాంజలి కి జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో కొత్తగా ఎన్నికైన సర్పంచి ,ఉపసర్పంచ్ లకు ,వార్డు మెంబర్లకు సన్మానం చేశారు .మాజీ రెడ్డి సంఘం అధ్యక్షులు అంజిరెడ్డి ,నేలకొండ అరుణ రాఘవరెడ్డి ,పూర్ణాన లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం

## పెద్దపల్లిలో బీజేపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 16:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణులు ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు పెద్దపల్లి బీజేపీ పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి, టపాకాయలు పేల్చుతూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కూటమికి ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించి బీజేపీకి మద్దతు తెలిపారని అన్నారు. ఇటీవల కేరళ మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీజేపీ కార్పొరేషన్‌ను కైవసం చేసుకోవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.
రాబోయే తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు బీజేపీకి అవకాశమివ్వాలని, పెద్దపల్లి మున్సిపల్‌లో కాషాయ జెండా ఎగిరేసి చైర్మన్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, మండల అధ్యక్షుడు సర్పంచ్ వెల్పుల రమేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, తాళ్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, బోలోవేన సురేందర్, ఉపాధ్యక్షులు పిట్ట వినయ్, కోశాధికారి సతీష్, కార్యదర్శులు పోగుల రాజు, మహేష్, ముంజ రాజేంద్రప్రసాద్, బొడ్డుపల్లి అంజి, పడాల శ్రీను, మోసం పల్లి శ్రీధర్, హరీష్, మధుకర్, శివసాయి, వినోద్ సాగర్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై సంబరాల్లో పాల్గొన్నారు.

# రాచర్ల బొప్పాపూర్( కాకుల గుట్ట) యువకుడికి బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఎంపిక

## సీఐ శ్రీనివాస్ గౌడ్ గ్రామ పాలకవర్గం ఘన సన్మానం



**ఎల్లారెడ్డిపేట మండలంలోని జనవరి 16( ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పరిధిలోని కాకుల గుట్ట చెందిన బత్తుల అనిల్ అనే యువకుడు బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. శుక్రవారం రోజు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రాహుల్ రెడ్డి గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి యువకుడిని శాలువాతో సన్మానించి అభినందించారు. నేటి యువత అనిల్ ను పూర్తిగా తీసుకోవాలని సూచించారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి

## - పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 16:** ప్రతి వాహన ప్రయాణం సురక్షితంగా ప్రారంభమై, సురక్షితంగానే ముగియాలంటే రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “ఎరైవ్ ఎలైవ కార్యక్రమంలో భాగంగా, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి పురపాలక సంఘం ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు సహా నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగం అనివార్యమని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని వివరించారు.అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని డీసీపీ హితవు పలికారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచికలను పాటిస్తూ వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఎరైవ్ ఎలైవ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి తన గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమేనని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని డీసీపీ పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ఆకుల వెంకటేష్, మునిసిపల్ కమిషనర్, పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ బి. అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ఐ జె. లక్ష్మణ్ రావు, పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీపీసీలో ముగ్గుల పోటీల ముగింపు

## ముఖ్య అతిథులుగా పుష్ప ఫేమ్ కేశవ,

## ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి) జనవరి 16:** ఎన్టీపీసీ పరిధిలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి పుష్ప సినిమా ఫేమ్ కేశవతో పాటు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు అతిథులు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంప్రదాయాలను పరిరక్షించడమే కాకుండా మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలు పండుగల సందడి, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఎన్టీపీసీ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గులతో అలంకరించిన ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## పద్మ నగర్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### సర్పంచ్ మోర నిర్మల ఆధ్వర్యంలో



**తంగళ్ళపల్లి జనవరి 16(ప్రజా జ్యోతి) :** తంగళ్ళపల్లి మండలం పద్మానగర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు,చెంచా గోటి,పరుగు పందెం,తాడు దుంకుడు,సూది దారం పోటీలు పెట్టారు. గెలుపొందిన వారికి దాతల సహాయంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర నిర్మల,ఉప సర్పంచ్ వేముల శ్రీకాంత్,పద్మశాలి సంఘం అధ్యక్షుడు మోర శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట శ్రీహరి, కోశాధికారి సామల శ్రీనివాస్,వేముల శ్రీనివాస్,మోర కిరణ్,మోర దేవేందర్,బొద్దుల సంధ్య పాల్గొన్నారు.

## పల్లె సంస్కృతి ప్రతిబింబమే కనుమ పండుగ

### పశుపూజతో రైతుల కృతజ్ఞతాభావం వ్యక్తం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి జనవరి 16:**తెలుగు ప్రజల పండుగలలో కనుమకు ప్రత్యేక స్థానం ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్, జేఏన్‌టీయూహెచ్ జాక్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ డా. ఆకుల స్వామి వివేక్ పటేల్ పేర్కొన్నారు. భోగి, సంక్రాంతి తరువాత వచ్చే కనుమ పండుగ పల్లె జీవన విధానాన్ని, రైతు--పశు అనుబంధాన్ని ప్రతిబింబించే మహత్తర పండుగగా నిలుస్తుందని తెలిపారు.సంక్రాంతి అంటేనే రైతుల పండుగ కాగా, కనుమ ఆ పండుగకు పరాకాష్టగా భావిస్తారని చెప్పారు. ఈ రోజున వ్యవసాయానికి, పాడి పరిశ్రమకు తోడ్పడే ఆవులు, ఎద్దులను అలంకరించి పూజించడం ద్వారా రైతులు తమ కృతజ్ఞతను చాటుకుంటారని వివరించారు. పశువులను నదీ తీరాలకు లేదా చెరువుల వద్దకు తీసుకెళ్లి స్నానం చేయించి, నుదుట కుంకుమ దిద్ది, కొమ్ములకు కొప్పులు, మెడలో మువ్వల పట్టీలు, వీపుపై అలంకార పట్టీలు కట్టి ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారని తెలిపారు.కనుమ రోజున పశువులకు విశ్రాంతినిచ్చి వాటికి ఇష్టమైన ఆహారాన్ని సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని అన్నారు. అలాగే పెద్దలకు తర్పణాలు ఇవ్వడం, పెరుగును దానం చేయడం, గారెలు, ఆవడాలు వంటి సంప్రదాయ వంటకాలు చేయడం పరిపాటిగా వస్తోందని చెప్పారు. కొన్నిచోట్ల కోడిపందేలు, ఎడ్ల పందేలు నిర్వహించే ఆనవాయితీ ఉన్నప్పటికీ, జీవహింసకు దూరంగా ఉండాలనే ఆలోచనతో వాటిని విరమించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.కనుమ నాడు వనభోజనాలు, కుటుంబ సమేతంగా వేడుకలు జరుపుకోవడం ద్వారా పల్లె సంస్కృతి సంప్రదాయాలు మరింత బలపడుతున్నాయని డా. వివేక్ పటేల్ తెలిపారు. కనుమ పండుగ ప్రజల మధ్య ఆప్యాయతను, అనుబంధాలను పెంపొందించే పర్వదినమని అన్నారు. ఈ సందర్భంగా మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## చిన్న రాతుపల్లి గ్రామంలో కేజీ వీల్తో నడిపిస్తున్న ట్రాక్టర్ల సిజు

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 16 (ప్రజా జ్యోతి):**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన. గుడాల రాజేష్ జంగ అనిల్ లు ట్రాక్టర్లను కేజీలతో రోడ్డుపై నడిపించడంతో పోలీసులు వారి పై కేసు నమోదు. చేసి.ట్రాక్టర్లను సీజ్ చేసి. తదుపరి చర్యలకై తహసిల్దార్ కు .అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా కేజీ వీల్తో రోడ్డుపై ట్రాక్టర్లను నడిపిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని .పోలీసులు హెచ్చరించారు.



## మండేపల్లి గ్రామంలో కురుమ గొల్ల సేవా సంఘం ఎన్నికలు



**తంగళ్ళపల్లి జనవరి 16 (ప్రజా జ్యోతి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి గ్రామంలో కురుమ గొల్ల సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో కురుమ గొల్ల సేవా సంఘం అధ్యక్షుడిగా కాసాని శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా గుంటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా బండి చిన్న రమేష్,కోశాధికారిగా ఒగ్గు పెద్ద మల్లేశం ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్లుగా బండి శ్రీకాంత్,ఒగ్గు కనకయ్య,అమరగోండ ప్రభుదాస్, జగ్గాని మల్లేశంలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడిని చెన్నమనేని ప్రశాంత్ శాలువాతో సత్కరించారు. అనంతరం చెన్నమనేని ప్రశాంత్ మాట్లాడుతూ కురుమ గొల్ల సేవా సంఘానికి ఎలాంటి సహకారం అవసరమైనా అందిస్తానని,ఎల్లప్పుడూ సంఘంతో ముందుండి నడుస్తానని,సంఘానికి ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్,సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడు అసాని మహిపాల్ రెడ్డి,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దానవేని పెద్దయ్య,కొత్త రవీందర్ గౌడ్ దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

## చింతలఠాణ గ్రామంలో మహిళా సంఘాలతో పారిశుధ్యంపై అవగాహన



**తంగళ్ళపల్లి జనవరి16(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం చింతలఠాణ గ్రామంలో సర్పంచ్ గుర్రం అనసూర్య మహేందర్ ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులతో గ్రామ సమస్యలు మరియు పారిశుధ్య అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు అందజేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం చెత్త ఏర్పాటులో సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బోయిని తిరుపతి,వార్డు సభ్యులు పాల్గొనగా,గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధిలో శూన్యం

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**తిమ్మాపూర్ జనవరి 16( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గం అంటే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని. నేడు శని పట్టి కాంట్రవర్సీలకు అడ్డగా మారిందని బాలకిషన్ ధ్వజమెత్తారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి బుద్ధి మారడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తల గుండాయిజం ప్రజల వరకే కాకుండా ప్రజలకుసేవచేసేఅధికారులవద్దకు చేరిందన్నారు.మానకొండూర్ నియోజకవర్గం అనగానే అభివృద్ధి గుర్తుకు వచ్చేదని, ఇప్పుడు ఇసుక దందా, కమీషన్లతో నియోజవర్గానికి చెడ్డ పేరు వస్తోందన్నారు.ఎప్పుడు ఏ వార్త వస్తుందోనని అధికారులు భయపడుతూ పని చేస్తున్నారు. కమీషన్లు, అక్రమాలకు అధికారులను కవ్వంపల్లి బలి చేస్తున్నాడన్నారు.నీళ్లలో ఉన్న ఇసుకను తీసుకొని, రూ.కోట్లు సొమ్ము చేసుకుంటున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఇసుక ట్రాక్టర్లతో కుటుంబాలను పోషించుకుంటున్న మధ్య తరగతి కుటుంబాలపై ప్రతాపం చూపుతున్నాడని ధ్వజమెత్తారు. ఊటూరులో ఇసుక క్వారీ నడుపుతూ, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యేనే స్వయంగా ఇసుకదందా చేస్తూ, మానకొండూర్ మండల ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్నాడన్నారు.రసమయి బాలకిషన్ తెలిపారు. ఈ కార్యక్రమం లొ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్. నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల్లో తొలి గంటే ప్రాణరక్షణకు కీలకం

### - మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్



**రామగిరి, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే వచ్చే తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందితే ప్రాణాలు కాపాడవచ్చని మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ తెలిపారు. శుక్రవారం సెంటినరీ కాలనీలోని వీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంట అత్యంత కీలకమని, ఈ సమయంలో ప్రజలు భయపడకుండా బాధితులను ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వాడాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లు వినియోగించడం వంటి అలవాట్లు ప్రాణాంతకమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో రామగిరి తహసీల్దార్ సుమన్, ఎస్సైచేట తాడవేణి శ్రీనివాస్, ఎస్సై పురుషోత్తం దివ్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఉమేష్, ఆర్టీ–3 సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్, వీటీసీ మేనేజర్ సుజిత్‌తో పాటు రెవెన్యూ, పంచాయతీ శాఖల సిబ్బంది, కార్యదర్శులు, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి కూటమి విజయం

## కరీంనగర్ లో బిజెపి శ్రేణుల సంబరాలు



**కరీంనగర్ టౌన్ జనవరి 16 (ప్రజా జ్యోతి ):** మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో మొత్తం 227 మున్సిపాలిటీలకు గాను 150 పైగా మున్సిపాలిటీలను బిజెపి , మిత్రపక్షాలు కైవసం చేసుకొని విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చౌక్ లో సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి , మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ లు మాట్లాడుతూ దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని, నేడు మహారాష్ట్ర లో వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, బిజెపితోనే అభివృద్ధి సాధ్యమనే భావన ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యంగా అన్నమలై ను రసమలై అంటూ మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ థాకరే ఎద్దేవా చేయడం, హటావో లుంగీ , బజావో పుంగి అని నినాదం చేసినందుకు మహారాష్ట్ర ఓటర్లు థాకరే వ్యాఖ్యలను తిప్పికొడుతూచెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారన్నారు. ముంబై కార్పొరేషన్ నుండి థాకరేను కనుమరుగు చేశారని తెలిపారు. త్వరలో జరగబోయే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బిజెపి సత్తా చాటి చెబుతామని, నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కొలగని శ్రీనివాస్, వంగల పవన్ బండ రమణా రెడ్డి, కటకంలోకేష్, దుబాల శ్రీనివాస్, బల్బీర్ సింగ్, నాంపల్లి శ్రీనివాస్, గాజె రమేష్, నరహరి లక్ష్మారెడ్డి, ఈసంపల్లి మహేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, వాసు, శ్రీధర్ , బాలు, సుధాకర్ లతో పాటు జోన్ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ స్థలంలో సోలార్ ప్లాంట్ అన్యాయం

## - నూతన ప్రభుత్వ భవనాలు ఎక్కడ- బీజేపీ నేత మొలుమూరి శ్రీనివాస్ ధ్వజం



**జనవరి, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర హోం మంత్రి శంకుస్థాపన చేసిన రామగిరి పోలీస్ స్టేషన్ నిర్మాణ భూమిలోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పూర్తిగా అన్యాయమని పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. రామగిరి మండలాన్ని పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, మంథని ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వైఖరి ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తోందని ఆయన మండిపడ్డారు. రామగిరి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని 11 గ్రామ పంచాయతీలలో సుమారు 50 వేల జనాభా ఉన్నప్పటికీ ఇప్పటివరకు నూతన భవనం నిర్మించలేదని, రామగిరి మండలంలోని మొత్తం 16 గ్రామాల్లో మెజారిటీ గ్రామాలు సింగరేణి ప్రభావిత గ్రామాలే అయినప్పటికీ, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల కోసం స్థలాలు కేటాయించకుండా, సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు. రామగిరి గా నూతన మండలము ఏర్పాటైనప్పటినుండి ఇప్పటివరకు ఏ ఒక్క ప్రభుత్వ శాఖకు సొంత భవనాలు లేకపోవడం, సింగరేణి యాజమాన్యం అరా కొరాగా ఇచ్చిన భవనాల్లో / క్వాటర్లలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న అవి శిథిలావస్థలో ఉండటంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రజలకు సరైన సేవలు అందడం లేదన్నారు. సింగరేణి యాజమాన్యం సీఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధులను ఇతర జిల్లాలకు కేటాయిస్తూ, సింగరేణి ప్రభావిత మండలమైన రామగిరికి నిధులను ఏ మాత్రం కేటాయించడం లేదని ఆరోపించారు. ఎన్నోసార్లు వినతిపత్రాలు సమర్పించినా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్పందించకపోవడం ప్రజా సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రామగిరి మండలానికి వెంటనే ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని, సింగరేణి సీఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో సోలార్ ప్లాంట్ పనులను వెంటనే నిలిపివేసి, ఆ భూమిని ప్రజలకు అవసరమైన నూతన ప్రభుత్వ భవనాలకు కేటాయించాలని ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.లేకపోతే రానున్న రోజుల్లో ప్రజలతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రామగిరి మండల ప్రజల సహనాన్ని ప్రభుత్వం మరింతగా పరీక్షించవద్దని ఆయన స్పష్టం చేశారు.

# సిరిసేడు శివాలయం నూతన కమిటి ఎన్నిక

## చైర్మన్ గా గన్ను నితిన్ తేజ



**జమ్మికుంట, జనవరి16 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయం నూతన కమిటీ చైర్మన్ గా గన్ను నితిన్ తేజ ని ఏకగ్రీవంగా శుక్రవారం సిరిసేడు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల - కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సిరిసేడు, మర్రివానిపల్లి, భోగంపాడు, పాతర్లపల్లి సర్పంచ్ లు గ్రామస్తులు సమక్షంలో చైర్మన్, 12మంది పై ఎన్నిక నిర్వహించారు.. శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయం నూతన కార్యవర్గ చైర్మన్ గా గన్ను నితిన్ తేజ, సిరిసేడు డైరెక్టర్లుగా కొక్కుల దేవేందర్, గుండారపు కుమారస్వామి, కంపేట సంతోష్, కొమ్రాజు తిరుపతి, జోడు శ్రీనివాస్, గొట్టె రాణి - రాజశేఖర్, మర్రివానిపల్లె డైరెక్టర్లు వేముల సుధాకర్ రెడ్డి, మర్రి వీరారెడ్డి, భోగంపాడు డైరెక్టర్లు కుంట రవీందర్ రెడ్డి, సామా శ్రీనివాస్ రెడ్డి, పాతర్లపల్లి డైరెక్టర్లు బైరెడ్డి రజిత, గంకిడి తిరుపతిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రేనుకుంట్ల శ్యామల-కుమార్,మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఏలేటి నిర్మల - రఘుపతి రెడ్డి, బైరెడ్డి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రఫీ ఖాన్, ఉపసర్పంచ్ నాగపూరి వంశీ, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు పుట్ట రాజు, కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, ముస్తఫా ఖాన్, సురేష్, దుర్గయ్య,మహిపాల్,చింటూ,యాదగిరి,సంజీవ్,రాజు, వెంకట నారాయణ, లక్ష్మిపతి,చంద్రమౌళి,రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకుల పంపిణీలో జాప్యం

## ఆగ్రహించిన వినియోగదారులు



**కోనరావుపేట: జనవరి.16(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలోని గొల్లపల్లిలో రేషన్ డీలర్ పండుగ పూట రేషన్ సరుకులు ఇవ్వనందంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెల ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ సంక్రాంతి పండుగ రోజు వచ్చి పంపిణీ చేస్తున్నడంతో వినియోగదారులు ఆందోళనకు దిగారు. పండుగ పూట రేషన్ బియ్యం తోనే పిండి వంటలు చేసుకోవలసి ఉండగా రేషన్ బియ్యం పంపిణీ చేయకపోవడంతో కిరాణా షాపుల్లో తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే రేషన్ డీలర్లు ఇష్టరీతిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రేషన్ సరుకులను వినియోగదారులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**జమ్మికుంట, జనవరి16 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట లో ఇటీవల మృతి చెందిన కొత్తూరి లచ్చమ్మ కుటుంబ సభ్యులను ఇల్లందకుంట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండారపు సాయికుమార్ పరామర్శించారు. కొత్తూరి లచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వేడుకున్నారు. కుటుంబ సభ్యులను కలిసి వారికి 50కిలోల బియ్యం అందజేసి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారికి మనోధైర్యం కల్పించారు. భవిష్యత్ లో వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తడిగొప్పుల నర్సయ్య, జక్కు కుమార్, కొత్తూరి రంజిత్, పెద్ది అభిలాష్, రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం

**కొనరావుపేట: జనవరి.16(ప్రజా జ్యోతి):.** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సింగం శ్రీహరి,ఉప సర్పంచ్ లంబ రాజు,వార్డు సభ్యులు ఈర్ల నాగలక్ష్మి - పర్శరాములు, లను ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగ సన్మానితులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఈర్ల పర్శరాములు, ఉపాధ్యక్షుల కంటె అశోక్, ప్రధానకార్యదర్శి దగ్గు శేఖర్,కోశాధికారి శ్రీరాముల దేవరాజు, సభ్యులు పాల్గొన్నారు,



# రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

**ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**




**కోనరావుపేట: జనవరి.16(ప్రజా జ్యోతి):** ఆర్రివ్ ఎలైవ్ అనే కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన పై పోలీస్ డిపార్ట్మెంట్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆర్రివ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున కొనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తతో వ్యవహరించాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేములవాడ లో మంత్రి సీతక్క పర్యటన

**వేములవాడ, జనవరి, 16: ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి సీతక్క శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సీతక్క ఆలయానికి రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారుఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకొని, భీమేశ్వర స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి స్వామి వారి ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం అందజేశారు.

## యాదవ నగర్‌లో 160 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్య పెంపు

**సుల్తానాబాద్ జనవరి 16 (ప్రజా జ్యోతి) :** వేసవికాలంలో పెరిగే విద్యుత్ లోడును ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని యాదవ నగర్‌లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని 160



కేవీఏకి పెంచారు. దీంతో ఈ ప్రాంతంలో వోల్టేజ్ హెచ్చుతగ్గులకు చెక్ పడనుంది. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి ఎస్ఈ వి.గంగాధర్ పర్యవేక్షించగా, డీఈ రాజబ్రహ్మచారి, డీఈ (టెక్నికల్) బాలయ్య, ఏడీఈ సుల్తానాబాద్ రామస్వామి, ఏఈ సుల్తానాబాద్ కిషోర్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఇప్పటివరకు సుల్తానాబాద్ పరిధిలో అదనపు సామర్థ్యంతో కూడిన 160 కేవీఏ డీటీఆర్‌లు మొత్తం ఐదు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వీటివల్ల వేసవిలో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉండి, వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ అందుతుందని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా కొనసాగించడమే లక్ష్యంగా అన్ని చర్యలు చేపడుతున్నామని విద్యుత్ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# అనుపురంలో ఎర్రం ఆగయ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**వేములవాడ, జనవరి, 16: ప్రజాజ్యోతి..** వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులుఎర్రంఆగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహ భరితంగా ముగిసింది.. ఈ కార్యక్రమానికి వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు.. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేతగా నిలిచిన జట్టుకు నిర్వాహకులు ఎర్రం. ఆగయ్య ప్రైజ్మనీ తో పాటు ట్రోఫీని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.. ఈ సందర్భంగా సిఐ వీరప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతతకు మరియు శారీరక దృఢత్వానికి ఎంతో మేలు చేస్తాయని, యువత క్రీడల ద్వారా క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఎర్రం ఆగయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ఈ టోర్న మెంట్ ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో క్రీడాకారులకు మరిన్ని ప్రోత్సాహకాలు అంది స్తామని తెలిపారు..స్థానిక సర్పంచ్ షేర్ల రాజేశ్వరి మల్లేశం, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి, బిజెపి పార్టీ నేత ఎర్రం మహేష్ కూడా హాజరై క్రీడా స్ఫూర్తిని అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఎర్రం సత్తయ్య, ఉపసర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల మహేష్, యూత్ అధ్యక్షులు చిట్ల శ్రీనివాస్,పోరెడ్డిశేఖర్,రాహుల్,గ్రామపెద్దలు,క్రీడాకారులు, మరియు గ్రామ యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## భక్తులవిశ్వాసములకుఅనుగుణంగా రాష్టంలోనిఆలయాలుఅభివృద్ధి జరుగుతుంది



**వేములవాడ, జనవరి, 16: ప్రజాజ్యోతి.** తెలంగాణ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రములోని అన్ని ఆలయాలు అభివృద్ధి చెందు న్నాయి అని మంత్రి సీతక్క అన్నారు..భక్తులువిశ్వాసంలకుఅనుగుణంగా ప్రజాప్రభుత్వము పనిచేస్తుంది. శుక్రవారం రోజున వేములవాడ బిమేశ్వర ఆలయంలోమంత్రిసీతక్కప్రత్యేకపూజలుచేశారు. ఈసందర్భముగా వేములవాడ ఆలయం ను 150కోట్ల రూపాయ లుతో ప్రజ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది అని అన్నారు. ఒక్క వేములవాడ లోనే కాదు రాష్ట్రములోని అన్ని ఆలయంల సి. ఏం. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నవి అని అన్నారు.

# జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్



**ముస్తాబాద్, జనవరి 16( ప్రజా జ్యోతి):** జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ మండలంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ , ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి , పోతుగల్ ఉపసర్పంచ్ కోలా కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కోసం క్రీడలు ఎంతో అవసరమని, ప్రతి యువకుడు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు రంజాని, నరేష్ రాజు, గ్రామ యువతతో పాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

## గాలం గుట్ట " మాఘమాఅమావాస్య "వేడుకలకు రావాలని చొప్పదండి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఎల్లారెడ్డిపేట జనవరి 16( ప్రజా జ్యోతి) :** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలోని గాలం గుట్ట ఆంజనేయ స్వామి టెంపుల్ కి మాఘమా అమావాస్య గుడిలో జరిగే జాతర కురావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు పొన్నవేని రాజు ఆధ్వర్యంలో గొల్లపల్లికి చెందిన బుగ్గ కృష్ణమూర్తి వార్డ్ మెంబర్ దేవరాజు ,సుధాకర్ గౌడ్ ,రాజిరెడ్డి తదితర నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును ఆహ్వానించారు. సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా గాళం గుట్ట సందర్శిస్తాను అన్నారు.

# బూత్ నిర్మాణ్ అభియాన్‌పై బీజేపీ సమీక్ష - వీణవంక మండలంలో సమావేశం



**వీణవంక, జనవరి 16 ( ప్రజాజ్యోతి ):**
బీజేపీ వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో, మండల శాఖ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అధ్యక్షతన "బూత్ నిర్మాణ్ అభియాన్ -- మండల కార్యశాల సమావేశం"ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా బూత్ నిర్మాణ్ అభియాన్ కో--కన్వీనర్ సి హెచ్ నరసింహ రాజు మాట్లాడుతూ,"బూత్ స్థాయే బీజేపీకి బలమైన పునాది" అని స్పష్టం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త తమ తమ బూత్‌లను మరింత పటిష్టం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తేనే బలమైన పార్టీ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బలమైన బూత్ కమిటీలు, సమగ్ర ఓటరు డేటా, నిరంతర ప్రచారం, పోలింగ్ రోజున పూర్తి స్థాయి సంసిద్ధత ఉండాలని సూచించారు. శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు సమన్వయంతో పనిచేసి బూత్‌లను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల పక్షాన నిరంతరం పనిచేయాలని నరసింహ రాజు అన్నారు. కార్యకర్తల అంకితభావమే పార్టీ విజయాలకు మూలాధారమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్, బూత్ నిర్మాణ్ మండల కన్వీనర్ ముత్యాల రవీందర్, దాసరి భాస్కర్, బొంగోని ఎల్లా గౌడ్, నల్లగొని రమేష్ గౌడ్, దేవల్ రెడ్డి, పర్లపెల్లి స్వామి, రమణారెడ్డి, సమ్మయ్య, దామోదర్, పత్తి శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వరరావు, సిలివేరు రాజు తదితర సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**ఆసుపత్రి సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా వైద్యాధికారినీ డాక్టర్ సుజాత**



**ఎండపల్లి జనవరి 16, (ప్రజా జ్యోతి).**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా వైద్యాధికారినీ,డాక్టర్ సుజాత అలాగే డీపీవో రవిందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా,ఆసుపత్రి పరిసరాలను రోగులకు అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు యోగ గురించి తెలియజేయాలని వారితో యోగా కూడా చేయించాలని చెప్పారు. పలురికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సమీన, వైద్యులు మౌనిక,వైద్య సిబ్బంది సిహెచ్.విజయ ఎన్/ఓఎండి నజియా ఫార్మసిస్ట్ ఎస్ శ్రీనివాస్ ఎంపిహెచ్ ఎ(ఎం)వై చంద్రశేఖర్,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్**



**ఎండపల్లి జనవరి 16, ప్రజా జ్యోతి :**
రోడ్డు ప్రమాదం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ అన్నారు,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఐపీఎస్ ఆదేశాల మేరకు,జగిత్యాల డిఎస్పి రఘుచందర్ సూచనలతో,ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో (అరీవ్ ,అలైవ్ )సురక్షితంగా ప్రయాణించండి, క్షేమంగా గమ్యం చేరండి, రోడ్డు భద్రత పట్ల వాహన దారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ, తగిన సూచనలు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచిస్తూ, మద్యం సేవించి వాహనం నడుపరాదని, సీట్ బెల్ట్ తప్పకుండ ధరించాలని ,ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబారిపేట గ్రామ ప్రజలు, వెల్గటూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# దళిత సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా బొడ్డెల్లి అజయ్**

**కొడిమ్యాల,జనవరి 16,(ప్రజాజ్యోతి):**
మండలం నాచుపల్లి గ్రామంలో దళిత సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొడ్డెల్లిఅజయ్,ఉపాధ్యక్షుడిగా తాండ్రాల మల్లయ్య,కోశాధికారిగా కొత్తూరి హరీష్,ప్రచార కార్యదర్శిగా చిర్ర నవీన్,రైటర్ గా హరీష్ ఎన్నికయ్యారు. సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా ఎంపికైన యువకునికి ఘన సన్మానం

**పొన్నం మణి ఎంపిక కావడం పట్ల**

**వెలువెత్తుతున్న అభినందనలు,**



**ఎండపల్లి, జనవరి 16, ప్రజా జ్యోతి :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన పొన్నం నరేష్ ప్రథమ కుమారుడు పొన్నం మణి ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్సెస్సీ జిడి) విడుదల చేసిన ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడంతో, పలువురు యువకులు, సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ, మన గ్రామంలో పొన్నం మణి బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నిర్దిష్ట లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు వెళుతున్న యువతకు, ఏది అడ్డు రాదని, ఎస్సెస్సీ జిడి ఫలితాల్లో బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా విజయం సాధించి ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలిచారని,కొనియాడారు,ఈ కార్యక్రమంలో యువత, పాల్గొన్నారు.

# లోగిల్లలో రంగవల్లులు



**జగిత్యాల టౌన్, జనవరి 16, ప్రజాజ్యోతి :**జగిత్యాల పట్టణంలో పలు వీధులలోసంక్రాంతిపండగనుఘనంగాఉత్సాహంగాజరుపుకున్నారు. ఇంటి ముంగిట రంగవల్లులు,ఘుమఘుమల పిండివంటలు హరిదాసుల కీర్తనలు. నింగిని తాకే పతంగులు పల్లె అందాల ప్రతి బింబంగా పలకరించ వచ్చె సంక్రాంతిని జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆడ పడచులు ఉదయాన్నే వారి వారిఇంటి ముంగిట్లో రంగురంగులతో ముగ్గులు వేసి అలాగే వివిధ కొటేషన్ లు వేసి ముఖ్యమంగా జగిత్యాల పట్టణంలో వేసిన కొటేషన్ భద్రత వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా భద్రతకు సంబంధించిన వ్యాఖ్యాలు హెల్మెట్ తోనే పునర్జన్మ, అతివేగం వద్దు ప్రాణము ముద్దు, భద్రత నియమాలను పాటించండి,జనవరి 15 భారత సైనికుల దినోత్సవ శుభాకాంక్షలు అనే కొటేషన్స్ చాలామందిని ఆకర్షించినవీ అందరూ చల్లగా ఉండాలని సంక్రాంతిని వేడుకగా జరుపుకున్నారు.



# జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి మామిడి తోటల సందర్శన



**జగిత్యాల రూరల్,జనవరి16, ప్రజాజ్యోతిః** జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ 2026 జనవరి 16 శుక్రవారం రోజున జగిత్యాల రూరల్ మరియు మల్యాల మండలాల్లో మామిడి తోటలను సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 90శాతం తోటలలో పూత రావడం జరిగింది అని తెలిపారు. చలి తీవ్రత కొంత తగ్గడం వలన పూత మొత్తం విచ్చుకుని తెల్ల పూత దశకు చేరుకుందని తెలిపారు.చాలా మంది రైతులు పూత రావడం జరిగింది అని తెలుపుతూ పలధికరణ చెందడం లేదని దిగులు చెందుతున్నారు కాబట్టి రైతులు ఓపిక తో ఎదురు చూసి వీలు అయితే తేనెటీగలను తోటలలో పెంపకం చేపట్టడం ద్వారా అధిక మొత్తంలో పలధికరణ పొందవచ్చు అని తెలిపారు. రైతులు ఇది వరకే తేనె మంచు పురుగు నివారణ కొరకు సస్యరక్షణ చర్యలు చేపట్టడం జరిగింది కావున గతం తో పోలిస్తే ఈ సంవత్సరం తేనె మంచు పురుగు ఉధృతి తక్కువగా ఉందని మరియు ఈ సమయంలో ఎలాంటి పురుగు మందులు స్ప్రే చేయకూడదని తెలుపుతూ స్ప్రే చేసినచో పూత రాలిపోయే అవకాశం ఉందని తెలిపారు.పూత తక్కువ వచ్చిన తోటలలో పలదీకరణ కొరకు స్ప్రేచేయాలనుకుంటే పొటాషియం నైట్రేట్ , బోరాన్ కలిపి తక్కువ ప్రెషర్ తో లేదా పొగ రూపంలో స్ప్రే చేసుకోవాలి వీలు అయినంత వరకు అధిక పూత వచ్చిన తోటలలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడం ఉత్తమం అని తెలిపారు.అదేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా తేనెటీగల పెంపకం కొరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు తేనెటీగలు తోటలలో పెంచుకోవడం వలన అధిక మొత్తంలో పలదీకరణ చెందడంతో పాటు రైతులకు తేనె ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. వీటికి గాను తేనెటీగలు సరఫరా చేసే కంపెనీలు, తేనె కొనుగోలు చేసే కంపెనీ లు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు ఈ పథకం లో ఒక్కో రైతుకు గరిష్టంగా 50 పెట్టెలు మరియు తేనేటిగలపై 1,20,000/- వరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. దీనితో పాటు మామిడి కాయలపై తేనె మంచు పురుగు, దోమ, తామర పురుగులు, సొన కారుట, మసి మరియు మంగు తెగులు నివారణకు 50% రాయితీ పై ఫ్రూట్ కవర్లు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఒక్కో ఫ్రూట్ కవర్ ధర 2/- ఉంటుందని రైతులు కావలసినన్ని కవర్లు కొనుగోలు చేసుకొని దరఖాస్తు తో పాటు బిల్ సమర్పించినచో ఒక్కో ఫ్రూట్ కవర్ కు గాను రూ 1/- చొప్పున రైతు ఖాతాలో జమచేయబడునని తెలిపారు. జిల్లాలోని రైతులు అందరూ ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని అధిక మరియు నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెఛ్ ఈ ఓ ఏ. అనిల్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# సైనిక దినోత్సవం సందర్భంగా విశ్రాంత అవల్దార్ మెట్టు ప్రకాష్‌కు సన్మానం



**మేడిపల్లి, జనవరి 16( ప్రజా జ్యోతి ):** సైనిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం విశ్రాంత అవల్దార్ మెట్టు ప్రకాష్‌ను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి మేడిపల్లి--భీమారం రెండు మండలాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, 17 సంవత్సరాల పాటు జమ్ము కాశ్మీర్ సరిహద్దుల్లో దేశ సేవలందించిన విశ్రాంత అవల్దార్ మెట్టు ప్రకాష్‌కు శాలువాలు కప్పి గౌరవం అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్ మాట్లాడుతూ, నేడు దేశ ప్రజలంతా ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే, సరిహద్దుల్లో సైనికులు మంచు గడ్డలను కూడా లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి నిరంతరం కాపలా కాస్తూ దేశ రక్షణకు అంకితమై ఉండటమే కారణమని అన్నారు. దేశ భద్రతలో సైనికుల పాత్ర అమూల్యమని, వారి సేవలను ప్రతి పౌరుడు గౌరవించాలని పేర్కొన్నారు.అవల్దార్ మెట్టు ప్రకాష్ మాట్లాడుతూ, 17 సంవత్సరాల పాటు దేశానికి సేవ చేసే అవకాశం లభించడం తన జీవితంలో గర్వకారణమని తెలిపారు. సరిహద్దుల్లో సేవలు నిర్వహించిన రోజులు మరువలేనివని, దేశ రక్షణే సైనికుడి ప్రధాన ధ్యేయమని అన్నారు. తనను సత్కరించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దుమాల ప్రేమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు మామిడి ఆంజనేయులు, నీలగిరి ప్రవీణ్ రావ్ , సహాయ కార్యదర్శి ఎండీ రహీం, కోశాధికారి అందె అశోక్ కుమార్, గౌరవాధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ముఖ్య సలహాదారు ఎండి రఫీతో పాటు కార్యవర్గ సభ్యులు చిరుమల వజ్ర లింగం, జంగిలి గంగ నరసయ్య, పాలెపు రమేష్, దుమాల అనిల్ కుమార్, ఎలుమలపల్లి చిరంజీవి, కోటూరి వేణు, పల్లికొండ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందచేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**- పేద ప్రజలకు భరోసా సీఎం సహాయ నిధి-జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**



**జగిత్యాల టౌన్, జనవరి 16,ప్రజాజ్యోతిః** జగిత్యాల మోతె రోడ్డు లోని పార్టీ కార్యాలయంలో2026 జనవరి16 శుక్రవారం రోజున పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసి ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలువగ స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల ఎల్ ఓ సి నీ అశ్వినికి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు భరోసా సీఎం సహాయ నిధి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అడువాల లక్ష్మణ్ మాజీ వైస్ చైర్మన్ గోలి, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికులకు పి ఎఫ్ ఏర్పాటు చేయాలి

**- పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటు చేయాలి**

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్, జనవరి 16,ప్రజాజ్యోతిః** కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలుతోపాటు, క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే మల్టీ పర్పస్ శానిటేషన్ కార్మికుల భవిష్యత్తు కు భరోసా కల్పించేందుకు ప్రావిడెంట్ ఏర్పాటుతోపాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పత్రికలకు ఒక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలక మండళ్లకు, తెలుగువారి ఆత్మీయ పండుగ అయిన సంక్రాంతి శుభ సందర్భాన, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.277 కోట్ల నిధులు విడుదల చేయటం పట్ల జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి చేపట్టే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాల అమలు భాధ్యత ప్రధానంగా గ్రామ పంచాయతీలపైనే ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖలో నొక్కి చెప్పారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆలోచనా విధానానికి అనుగుణంగా, గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహణతోపాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధుల కల్పన కూడా ప్రధానమని, అందులో భాగంగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒకవైపు గ్రామీణ ప్రాంతంలోని, వ్యవసాయ కూలీలకు, ఉపాధి కోరుకునే వారందరికి ఉపాధి కల్పించడంతోపాటు, నిర్మాణాత్మకంగా ఆదాయం కొరకు కూడాఉపయోగపడుతుందన్నారు. గ్రామస్థాయిలో చేపట్టబడే అభివృద్ధి కార్యక్రమాలకుతోడు, కేంద్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చబడే కేంద్ర 15 ఫైనాన్స్, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చే స్టేట్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ నిధులకుతోడు, క్రయ విక్రయాలపై సమకూరే ఆదాయం, ఇతర ఏవిధమైన నిధులు అయినను, నిబంధనల మేరకు, గ్రామ పంచాయతీలకు విడుదల చేయబడినప్పుడు మాత్రమే గ్రామాల్లో ఆశించిన అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశముంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.ఈ నిధులతో కూడిన అభివృద్ధికితోడు, గ్రామ పంచాయతీ విధిగా నిర్వహింపచేయవలసిన బాధ్యతలు పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ ప్రధానంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో మల్టీ పర్పస్ వర్కర్ల పైనే ఉంటుందని అన్నారు.ఈ కార్మికులకు సంబంధించిన వేతనాలు రూ.9,500 మాత్రమేనని అన్నారు రూ.9,500 తో ఆధారపడి కొనసాగుతున్న వారి భవిష్యత్తుకు సంబంధించి ప్రభుత్వంచే గాని, సంబంధిత గ్రామ పంచాయతీల నుండి గాని ఏవిధమైన ఉద్యోగ భద్రత లేకపోవడంతో అభద్రతా భావంతో జీవితంకొనసాగిస్తున్నారని వివరించారు. దేశాభివృద్ధికి ఆధారమైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధుల విడుదలకుతోడు, ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామ పంచాయతీల బాధ్యతలు నెరవేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు భవిష్యత్ భరోసా కోసం ప్రాదిడెంట్ ఫండ్ ఏర్పాటు చేయటంతోపాటు ఉద్యోగభద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# దుబ్బపేట సమ్మక్క సారలమ్మ గద్దెల పరిశీలన

**మల్హార్, జనవరి 16 ప్రజాజ్యోతి :** మండలంలోని దుబ్బపేట - చిన్నతూశీడ్ల శివారులో కొలువైన మినీ మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెలను శుక్రవారం మండల తహసీల్దార్ కె రవి కుమార్ సందర్శించారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రదాన బీటీ రోడ్డు నుండి గద్దెల వరకు తాత్కాలిక రహదారి, విద్యుత్ సింగిల్ ఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటు, త్రాగు, మరుగుదొడ్లు తదతర ఏర్పాట్ల పై తహసీల్దార్ కు జాతర నిర్వాహకులు విన్నవించారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు

**తుది దశలో మేడారంలో గద్దెల పునర్నిర్మాణ పనులు**

**భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి**

**అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు**

**మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తాము**

**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**రూ. కోటి నిధులతో తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన**





**రాజన్న సిరిసిల్ల జనవరి -16 (ప్రజాజ్యోతి)**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్ లలో కలిపి రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేశారని, సీఎం, ఇతర మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వివిధ శాఖల నుంచి నిధులు తీసుకువచ్చి వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన కృషి, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆసక్తితో రాజన్న ఆలయ విస్తరణకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల దేవుడిగా పేరుగాంచిన రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులకు రూ. 200 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. వందల ఏండ్లపాటు చరిత్రలో నిలిచేలా..చరిత్ర తెలిసేలా నిర్మాణాలు పూర్తి అవుతున్నాయని వివరించారు. మేడారం జాతరకు ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేశారు. మేడారం జాతరకు ఇక్కడి భక్తులు రావాలని కోరారు. ఇటు రాజన్న ఆలయ విస్తరణ పనులు, మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులు జరుగుతుండడంతో సీఎం రేవంత్ రెడ్డి సంతోషంగా ఉన్నారని వివరించారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి అయిన తరువాత వస్తానని తెలిపారు.

జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మిస్తున్నామని, మండలాల్లో సైతం భవనాలు నిర్మించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. 60 ఏండ్ల వయసు వారు కూడా మహిళా సంఘాలలో చేరవచ్చని వివరించారు. అర్హులైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరాలని, వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ యూనిట్లు, స్వయం ఉపాధి యూనిట్ లు, స్కూల్ యూని ఫారం కుటించే బాధ్యత కూడా అప్పగించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్ లు సిరిసిల్లకే కేటాయించామని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు మిగతా చీరలు త్వరగా ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో పంపిణీ చేయాల్సి ఉందని తెలిపారు. మహిళా సంఘాల్లోని సభ్యులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటే రుణ సహాయం కూడా అందిస్తున్నామని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటి ఈశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఒకే సంస్కృతి ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి అందరం కలిసి సిఎంను కలుస్తామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రెండు లక్షల రుణ మాఫీ ఇలా ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. విప్ అడిగిన పనులకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

**వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం**

వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుంచి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ (సాయి రక్ష) వరకు మొత్తం 3. 6 కిలోమీటర్ల పరిధిలో 146 విద్యుత్ స్తంభాలతో సుందరీకరణ పనులకు సుమారు 2 కోట్ల 65 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతున్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. వేములవాడలో దసరా పండుగ సందర్భంగా మహాలక్ష్మి వీధిలో జమ్మి చెట్టు వరకు నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ. 1.30 కోట్లు, బీసీ భవన్ రూ. - 1.30 కోట్లు, ఎస్టీ భవన్ రూ.- 1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ రూ. - 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లింలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని వెల్లడించారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నా యన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. వేములవాడ పరిధిలోని నాంపల్లి గుట్ట నుండి సంకేపల్లి వరకు పాత రోడ్డు ఉందని దానిని అభివృద్ధి చేయాలని, కోనాయపల్లి కాషాయపల్లి మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బాలానగర్ షత్రాజ్ పల్లి మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, రుద్రంగి భీమారం మండలాల్లో ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం చేపట్టాలని మంత్రిని ప్రభుత్వ విప్ కోరారు.

**ఆలయ విస్తరణ పనుల్లో పాలుపంచుకోవడం అదృష్టం**

వీటీడీఏ వైస్ చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గా శ్రీ రాజ రాజేశ్వర ఆలయ అభివృద్ధి పనుల్లో భాగస్వామి కావడం అదృష్టమని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తిప్పాపూర్ జంక్షన్ వద్ద శివుడి థీమ్ తో అభివృద్ధి చేస్తామని వివరించారు. వీటీడీఏ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరస్వామి ఆలయంతో పాటుగా బద్ది పోచమ్మ ఆలయం, గుడి చెరువు సుందరీకరణ, వేములవాడ మున్సిపల్ రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చర్యలు

**- "అలైవ్ అరైమ కార్యక్రమంపై పోలీస్ విస్తృత అవగాహన**

**- నూతన సర్పంచ్, ఉపసర్పంచులకు "అలైవ్ అరైమపై అవగాహన సదస్సు - ఎస్ఐ నవీన్ కుమార్**



**కథలాపూర్, జనవరి 16(ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "అలైవ్ అరైమ ఉద్దేశమని కథలాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం కథలాపూర్ పోలీస్ స్టేషన్లో నూతన సర్పంచులు ఉపసర్పంచులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా "అలైవ్ అరైమ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అధిక వేగం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వంటివే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. "అలైవ్ అరైమ కార్యక్రమం ద్వారా ఈ ప్రమాదకర అలవాట్లపై ప్రజల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, గ్రామాలు--పట్టణాల్లో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ఎంత ముఖ్యమో ప్రజలకు వివరిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ఉపయోగించాలి, మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపకూడదని పోలీసులు సూచించారు. అలాగే రాత్రి ప్రయాణాల్లో జాగ్రత్తలు, వాహనాల సరైన నిర్వహణ, లైసెన్స్ తప్పనిసరి వంటి అంశాలపై కూడా వివరించారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగులుస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తమ జీవితంలో భాగంగా మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, నూతన సర్పంచ్, ఉపసర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.